క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. బ్రాహ్మణవాడ, ప్రశాంతి హాస్పిటల్, నాగులవీధి, ఇమ్లీపుర, పింజర్ల, కాపువాడ, అలంకార్ సర్కిల్, కాకతీయ కాలనీ, గుండం, విజయ డెయిరీ, ఉజ్లీబేస్, గడీ మాజిద్, జామా మాజిద్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ ఇన్‌చార్జ్ డీఈ పి.తిరుపతి తెలిపారు. శివనగర్, చింతల్, ఎ.ఎస్.రెడ్డి నగర్, తూర్పు కోట, పడమర కోట, మధ్యకోట, పుప్పాలగుట్ట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఒక ప్రకటనలో వివరించారు.

మెట్టుగుట్టపై సంకటహర చతుర్థి పూజలు

మడికొండ: సంకటహర చతుర్థిని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం మడికొండలోని మెట్టురామలింగేశ్వరస్వామి దేవాలయంపై ఉన్న విజయగణపతి ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలు, గరికలచే విశేష అర్చనలు, సంకటహర చతుర్థి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పరుశరాం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, మంత్రోచ్చరణల మధ్య గరికలతో వైభవంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణధికారి కే.శేషుభారతి, ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, ధర్మకర్తలు రాజుగౌడ్, దయాకర్, శ్రీనివాస్, ఉమ, కేదారి, జ్ఞానేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సురేందర్





అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్, శివ

హన్మకొండ అర్బన్ : అఖిల గాండ్ల తెలికుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ జక్కం సురేందర్, పిల్లలమర్రి శివ ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర నాయకుడు, ఎన్నికల అధికారి బొల్లం వీర సుందర్ తెలిపారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులకు ఎన్నికల అధికారి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం స భ్యులు పిల్లలమర్రి సతీష్, వెన్నంపల్లి శ్రీని వాస్, వీరలింగం, ఓం ప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు..



హన్మకొండ చౌరస్తా: ప్రకృతి వైద్యం, యోగాతో వయోవృద్ధులు ఆరోగాన్ని సంరక్షించుకోవచ్చని ఇంటర్నేషనల్ నేచురోపతి ఆర్గనైజేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సంగాల రవీందర్ తెలిపారు. హనుమకొండలోని ఒలివా ఆంక్యుపంక్చర్ క్లినిక్‌లో నిర్వహించిన శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరైన వృద్ధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శరీర స్వీయ, స్వస్థత సామర్థ్యాలకు ప్రకృతితో ఉన్న అనుసంధానాన్ని ప్రకృతి వైద్యం తెలియచేస్తుందని చెప్పారు. అనంతరం డాక్టర్ అన్వేష్ దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించగా హాజరైన వారికి పండ్లు, మొలకలు, మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో టెంబరేని అనిల్‌కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య



రమ (ఫైల్)

ఖిలా వరంగల్ : కడుపు నొప్పి భరించలేక ఓ వివాహిత రైలు కిందపడి ఆత్మహత్య కు పాల్పడింది. ఈ ఘటన వరంగల్ ధర్మారం రైల్వేగేట్ సమీపాన చోటుచేసింది. జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రాజు కథనం ప్రకారం .. ధర్మారం గ్రామానికి చెందిన గోపాల రమ (25) కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో నొప్పి భరించలేక ఆదివారం ధర్మారం రైల్వేగేట్ సమీపాన రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే జీఆర్పీ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. మృతురాలికి భర్త సతీశ్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం రమ మృతదేహాన్ని ఆమె తండ్రి రాజారామ్‌కు అప్పగించినట్లు జీర్పీహెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు.

సమస్యల్లో వాంబే కాలనీ

- అంతర్గత రోడ్లు లేక ఇబ్బందులు
- కానరాని చేతిపంపులు
- బర్నింగ్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేయాలి



డ్రెయినేజీ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు



క్వార్టర్స్ ముందు చెత్తా చెదారం

కాజీపేట రూరల్ : నగరంలోని 48వ డివిజన్ దర్గా సమీపంలోని వాంబే కాలనీ (బీజేపీ క్వార్టర్స్, పవన్ నగర్)లో సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బలహీనవర్గాల ప్రజలు (రిక్షా పుల్లర్స్)తో 2000 సంవత్సరంలో 180 క్వార్టర్స్‌తో వాంబే కాలనీ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా 2004లో నిర్మాణం పూర్తి కాగా అప్పటి నుంచి ప్రజలు నివాసం ఉంటున్నారు. క్వార్టర్స్‌లో సుమారు 350 మంది జనాభా ఉంది. దర్గా–భట్టుపల్లి మధ్యలో పవన్‌నగర్ ఉంది. కాలనీలో మంచినీటి కోసం స్టాటిక్ ట్యాంక్ ఒక్కటే ఉంది. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చేతి పంపులు కావాలని ప్రజలు కోరుతున్నారు. కాలనీలో డ్రెయినేజీల చుట్టూ, పరిసర ప్రాంతంలో చెట్లు పెరిగి దోమలు, విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని, దోమల బారిన పడి జ్వరాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. కాలనీలో అంకాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ తల్లీ, ఆంజనేయస్వామి, మద్దిరావమ్మ ఆలయాలు ఉన్నాయన్నారు. ఉత్సవాల సమయంలో ఈ ఆలయాల వరకు రోడ్డు సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దహనసంస్కారాల కోసం బర్నింగ్ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి శ్మశానవాటిక వరకు రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు. పవన్‌నగర్ నుంచి ఫాతిమానగర్, కాజీపేటకు రావాలంటే దర్గా రైల్వే గేట్ దాటాల్సి ఉంది. రైల్వేగేట్ పడినప్పుడు ఇక్కడ ప్రజలు పడే పాట్లు వర్ణనాతీతం. పవన్‌నగర్ ప్రజల కోసం కడిపికొండ రాజీవ్‌గృహకల్ప నుంచి భట్టుపల్లి మెయిన్‌రోడ్ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. వాంబే కాలనీ ప్రజల సమస్యలను పాలకులు, అధికారులు పట్టించుకోవాలని వారు కోరుతున్నారు.

సమస్యలు పట్టించుకోవాలి

కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి. సరైన రోడ్ల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నాడు స్థానిక కార్పొరేటర్, ఇతర పార్టీల నాయకులతో కలిసి 2000లో తాను 4వ డివిజన్‌గా వాంబేకాలనీ ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఈ కాలనీ ప్రజలకు అండగా ఉంటున్నాను.

– నార్లగిరి రామలింగం, మాజీ కార్పొరేటర్

పర్యావరణ పరిరక్షణకు గోవులను రక్షిద్దాం

- సైకిల్‌వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి



గోవుల పోషణకు చెక్కు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

విద్యారణ్యపురి : పర్యావరణ పరిరక్షణకు గోవులను రక్షిద్దామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. తన మనుమరాలు నేహా జన్మదినం సందర్భంగా ఆదివారం హనుమకొండలోని చింతగట్టువద్ద ఉన్న మహర్షి గోశాలలో గోవుల పోషణకు గోపాల్‌రెడ్డి రూ.2,016లు చెక్కు రూపంలో ఆగోశాల నిర్వాహకులు రమేష్ గురూజీకి అందజేశారు. ఈ సందర్భంగా జంగాగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గోవులను రక్షించుకోవటం ద్వారా సేంద్రియ ఎరువులు పొంది తద్వారా భూ కాలుష్యాలను నివారిస్తూ ఆర్గానిక్ పంటల ద్వారా ఆరోగ్యసమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సైకిల్ వాకర్స్‌అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ పులివెంట్ల అనంత్, కోశాధికారి పిరమేష్, బాధ్యులు డాక్టర్ సాంబమూర్తి, రాజమౌళి, సునీల్‌రెడ్డి, సురేందర్, నర్సయ్య, వేణుగోపాల్, సమ్మిరెడ్డి, గోశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా దామెర బాబురావును గెలిపించాలి



హన్మకొండ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ధర్మ టీచర్స్ యూనిట్ అభ్యర్థి, రిటైర్డ్ టీచర్ దామెర బాబురావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. ఆదివారం హనుమకొండ ఆదర్శ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అగ్రవర్ణ పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం భ్రష్టు పట్టిందని దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ శాతం అగ్రవర్ణాలకు చెందిన వారు పోటీ చేస్తున్నారని, నేటి వరకు పెద్దల సభలో ఎమ్మెల్సీగా వారే ఎన్నికవుతూ సొంత ఎజెండా ఏర్పాటు చేసుకుని లక్షలాది ఆస్తులు కూడగట్టుకున్నారని ఆరోపించారు. అగ్రవర్ణాలకు చెందిన ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు బోధించకుండా రియల్ ఎస్టేట్, చిట్టీల వ్యాపారం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి దామెర బాబురావు, ధర్మ టీచర్స్ యూనిట్ రాష్ట్ర అధ్యక్షుడు పాక లింగమల్లు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, రాజు, నాగరాణి, నాగయ్య, కుమార్, సంజీవ్, సుమన్, సునీల్, రవీందర్, మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు

ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలి

- జీసీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు



సమావేశంలో మాట్లాడుతున్న చిరంజీవులు

విద్యారణ్యపురి : వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికల బరిలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన పూల రవీందర్‌ను గెలిపించాలని బీసీ మేధావుల ఫోరం అధ్యక్షుడు మాజీ ఐఏఎస్ టి చిరంజీవి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండలోని హరిత కాకతీయలో నిర్వహించిన ఆ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో వివిధ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు,యూనివర్సిటీల అధ్యాపకులు కూడా ఆలోచించి బహుజనుడు అయిన పూలరవీందర్‌ను గెలిపించాలని కోరారు. ఫోరం బాధ్యులు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ వీరస్వామి, రిటైర్డ్ ఆధ్యాపకులు బాబురావు, మల్లయ్య పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల ఇంటింటి ప్రచారం



కాజీపేట అర్బన్ : సరోత్తమ్‌రెడ్డి కోసం ప్రచారం చేస్తున్న ఉద్యోగులు

కాజీపేట అర్బన్ : వరంగల్, నల్లగొండ, ఖమ్మం టీపీయూఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్‌రెడ్డి గెలుపు కోసం సీపీఎస్ ఉద్యోగులు ఆదివారం హనుమకొండలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి సరోత్తమ్‌రెడ్డిని గెలిపించుకుందామని ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అసోసియేట్ అధ్యక్షుడు కృష్ణకుమార్, హనుమాన్ల భాస్కర్, పులి దేవేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు యాద రవిలు ప్రచారం నిర్వహించారు.

మడికొండ : మడికొండలోని మెట్టురామన్న కాలనీలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ తరపున పోటీ చేస్తున్న పులి సరోత్తమ్ రెడ్డికి మద్దతుగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం మహేందర్, బొల్లికొండ వినోద్, కుమార్‌బాబు, దార ధనుంజయ్, పాల్గొన్నారు.

41వ డివిజన్‌లో..

ఖిలా వరంగల్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డి కోరారు. ఆదివారం వరంగల్ 41వ డివిజన్‌విశ్వనాథ కాలనీలో పార్టీ జిల్లా నేత కర్నే రవీందర్ అధ్యక్షతన బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సరోత్తమ్‌రెడ్డి హాజరై కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ మేయర్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, కుసుమ సతీష్, తిరుపతిరెడ్డి, మురళీకృష్ణ, మండల అధ్యక్షుడు నాగరాజు, వాసుదేవ్, గోపి, సాంబరాజు పాల్గొన్నారు.

సన్మానం



హన్మకొండ అర్బన్ : తాళ్లూరి పంచాక్షరయ్య నవనవతి మహోత్సవం సందర్భంగా ఆదివారం భద్రాచలం జిల్లా ఇరవేంటి గ్రామంలో ఏర్పాటు చేసిన తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు తాళ్లూరి పంచాక్షరయ్య పద్యమ అవధానంలో పాల్గొన్న కవయిత్రి గంకిడి అరుణ కీర్తిని ట్రస్టు సభ్యులు మొమెంటో, శాలువా, నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు చిగురుమల్ల శ్రీనివాసరావు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు హర్షిత్ ఎంపిక



వరంగల్: ఈనెల 17 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగనున్న 2వ హెచ్‌ఎఫ్ఐ ఆల్ ఇండియా ఇంటర్ డిస్టిక్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు పైడిపల్లికి చెందిన లేజర్ పాఠశాల విద్యార్థి జన్ను హర్షిత్ ఎంపికైనట్లు జైజవాన్ జై కిసాన్ స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు ఇట్యాల శ్రీనివాస్ తెలిపారు. హర్షిత్‌ను క్లబ్ అధ్యక్షుడు జన్ను కుమార్, గట్టు సంపత్, చెక్కర స్వామి, హ్యాండ్ బాల్ కోచ్‌లు జన్ను రాకేష్, రమేష్, విజయ్, రజిని కుమార్, సారంగపాణి, ప్రశాంత్, ఆకుల రంజిత్ కుమార్‌లు అభినందించారు.

‘అరూరి’ని పరామర్శించిన కేంద్రమంత్రి



మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను పరామర్శిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హన్మకొండ: బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. రమేశ్ తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని స్వగృహంలో అరూరి కుటుంబ సభ్యులను కిషన్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి, నాయకులు మార్తినేని ధర్మారావు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బన్న ప్రభాకర్, ఊకంటి వనంరెడ్డి, రాజు ఉన్నారు.

దర్గా కాజీపేటలో రేషన్‌బియ్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న రేషన్‌బియ్యం

కాజీపేట : దర్గా కాజీపేటలో ఓ ఇంటి ఆవరణలో దాచిపెట్టిన 13 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను ఆదివారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. దర్గా కాజీపేటకు చెందిన తూర్పాటి కుమార్ ఇంటి దగ్గర రేషన్‌బియ్యం నిల్వలు ఉన్నట్లుగా అందిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో రూ.32,500ల విలువ చేసే 13 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని కుమార్‌పై కాజీపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యం పట్టుకున్న సీఐ బాబులాల్‌తో పాటు సిబ్బందిని ఏసీపీ మధుసూదన్ అభినందించారు.

హరితహారం సృష్టికర్త కేసీఆర్



మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ : హరితహారం సృష్టికర్త బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ అని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ హైదర్‌గూడ పార్కులో సతీమణి రేవతి, కుమారుడు కృష్ణవ్ భాస్కర్, కమార్తె క్రిషిక భాస్కర్‌తో కలిసి వినయ్‌భాస్కర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భూతల్లికి ఆకుపచ్చని చీర చుట్టిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా : బత్తుల రాహుల్‌బాబు, బిందాస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ 4వ డివిజన్‌లోని రెడ్డికాలనీలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై 150 మంది చిన్నారులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా భక్తమార్కండేయ ఆలయ నిర్మాణం కోసం 500ల గజాల స్థలం, పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 1500ల గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రమేష్‌బాబు, పద్మశాలి సంఘం కార్యదర్శి గుర్రపు రమేష్, కోశాధికారి నరెట్ల మహేందర్, బాధ్యులు కుమారస్వామి, నరేందర్‌బాబు, రాజ్‌కుమార్, సురేష్, రాజేందర్, సత్తయ్య, శ్రీధర్, మహేందర్, శ్రీనివాస్, సారంగపాణి, నరేష్, రాజు, నవీన్ పాల్గొన్నారు.

అహింసావాది సంత్ సేవాలాల్

- సేవాలాల్ బంజార సంక్షేమ సంఘం, గోపాలపురం అధ్యక్షుడు జవహర్‌లాల్



మాట్లాడుతున్న జవహర్‌లాల్

హసన్‌పర్తి : అహింసావాది సేవాలాల్ అని సేవాలాల్ బంజార సంక్షేమ సంఘం, గోపాలపురం శాఖ అధ్యక్షుడు జవహర్‌లాల్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ కంటే ముందే అహింసను బోధించిన మహాపురుషుడు సేవాలాల్ అని కొనియాడారు. ఆదివారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపాలపురంలోని సంత్ సేవాలాల్ జయంతి బంజార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలో సేవాలాల్ సంచరిస్తూ బంజార సమాజానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బంజార సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దారావత్ రాంచందర్‌నాయక్, నాయకులు జైసింగ్ రాథోడ్, భూక్య చిన బాబునాయక్, ప్రొఫెసర్ వీరన్ననాయక్, రామెల్‌నాయక్, రాజునాయక్, జుమ్లానాయక్ పాల్గొన్నారు.

ముచ్చర్లలో ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

హసన్‌పర్తి : మండలంలోని ముచ్చర్ల జిల్లా పరిషత్ పాఠశాల (2004–05) పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం పాహిల్గటి వెంకటేశం, ఉపాధ్యాయులు బి.జయపాల్‌రెడ్డి, సుమతి, శ్రీలక్ష్మీ, కె.స్వామినాథ్, ఎం.దేవేందర్, శ్రీదేవి,రజనీదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శివరాత్రి పర్వదినాన్ని వైభవంగా నిర్వహిస్తాం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆలయ గౌరవ అధ్యక్షుడు దామోదర్

ఖిలా వరంగల్ : ఈనెల 26న నిర్వహించే శివరాత్రి పర్వదినాన్ని శివశక్తి వినాయక మందిరంలో వైభవంగా నిర్వహిస్తామని గౌరవ అధ్యక్షుడు బైరబోయిన దామోదర్, అధ్యక్షుడు సిద్ధం రాము పిలుపునిచ్చారు. ఆదివారం ఖిలావరంగల్ పెట్రోల్‌బంక్ జంక్షన్‌లో ఆలయ ప్రధాన కార్యదర్శి చెన్నూరి దేవేందర్ అధ్యక్షతన నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ మహాశివరాత్రి ఉదయాన్నే శివశక్తి వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయని, భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గజ్జెల శ్యాం,వడ్డెపల్లి భరత్, రఘు, శ్రీనివాస్, నాగరాజు, పెద్దపల్లి వరప్రసాద్, మోహన్‌నాయుడు, నవీన్, చక్రధారి, అచ్చ వినోద్‌కుమార్, అనిల్, వంశీకృష్ణ, భరత్, చేరాలు, ప్రగత్,రవి, సుమన్, ప్రభంజన్ పాల్గొన్నారు.

ఘనంగా ఏవీవీ పాఠశాల వార్షికోత్సవం



చందా కాంతయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాఠశాల యాజమాన్యం

రామన్నపేట : నగరంలోని ఏవీవీ ఇంగ్లిష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భుజేందర్‌రెడ్డి తెలిపారు. ముందుగా చందా కాంతయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల స్థాపన నుంచి నేటి వరకు తమ దాతృత్వాన్ని అందజేసిన, అందజేస్తున్న దాతలందరికీ పాఠశాల పాలకవర్గం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల పక్షాన పేరుపేరునా ఎన్.నవీన్ అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ చందా విజయకుమార్, ఏవీవీ పాలకవర్గ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి



కమిషనర్‌కు చెక్కు అందజేస్తున్న ఆస్పత్రి యాజమాన్యం

వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, గృహాలకు సంబంధించి ఆస్తి పన్నులు విధిగా సకాలంలో చెల్లించి నగర ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే కోరారు. హనుమకొండ హంటర్‌రోడ్‌లోని మెడికోవర్ యాజమాన్యానికి జీడబ్ల్యూఎంసీ విధించిన డీవియేషన్ ఫెనాల్టీ, జరిమానా, ఆస్తి పన్ను మొత్తం రూ.7,23,289 చెక్కు ఆదివారం కాజీపేట సర్కిల్ కార్యాలయంలో కమిషనర్‌కు అందజేశారు. డిప్యూటీ కమిషనర్ రవీందర్, రెవెన్యూ అధికారి యూసుఫొద్దీన్, సూపరింటెండెంట్ అనిల్, ఆర్ఐలు పాల్గొన్నారు.